తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు గెలుపు వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



## అడ్డగూడూరు బాలికల గురుకుల స్కూల్..

# ప్రిన్సిపాల్ అరెస్ట్

## ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసిన కలెక్టర్

**వంట మనిషి వెంకన్నతో పాటు ప్రిన్సిపాల్, కాంట్రాక్టర్ సోమయ్యపై కేసు**

**ముగ్గురినీ అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**స్కూల్‌ను సందర్శించిన చౌటుప్పల్ డీఎస్పీ, భువనగిరి అడిషనల్ ఎస్పీ**



ప్రిన్సిపాల్ ఝాన్సీరాణీ

ప్రజావారధి/మోత్కూరు

యాదాద్రి జిల్లా అడ్డగూడూరు బాలికల గురుకుల స్కూల్ ఘటనపై అధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. వంట మనిషి విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడిన విషయంలో తీవ్ర నిర్లక్ష్యం వహించిన స్కూల్ ప్రిన్సిపాల్ ఝాన్సీరాణీపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. ఆర్డీవో ఇచ్చిన ప్రాథమిక సమాచారంతో కలెక్టర్ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేశారు. ఇప్పటికే విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడిన వంట మనిషి శ్రీరాముల వెంకన్నపై అడ్డగూడూరు పోలీస్‌స్టేషన్‌లో పోక్సో కేసు నమోదు కాగా పరారీలో ఉన్న అతన్ని పోలీసులు హైదరాబాద్‌లో అరెస్టు చేశారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు గెలుపు వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక

**ఎఫెక్ట్**



వంట మనిషి వెంకన్న



స్కూల్‌లో అక్రమంగా తిష్ట వేసిన సోమయ్య

వంట మనిషి వెంకన్నను తీసుకొచ్చి పనిలో పెట్టడంతో పాటు స్కూల్‌లో అక్రమంగా కాంట్రాక్ట్ పనులు చేస్తున్న అటెండర్ పూలమ్మ భర్త సోమయ్యపై కూడా పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి, భువనగిరి అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ బుధవారం స్కూల్‌ను సందర్శించి విచారణ చేశారు. స్కూల్‌లో పనిచేస్తున్న వంట మనిషి వెంకన్న కామాంధునిగా మారి గత కొన్నిరోజులుగా సుమారు 18 మంది విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడగా, ప్రిన్సిపాల్ ఝాన్సీరాణీ గుట్టుచప్పుడు కాకుండా వంట మనిషిని స్కూల్ నుంచి పంపించి విషయం బయటకు రాకుండా తొక్కి పట్టింది. విశ్వసనీయ సమాచారంతో స్కూల్‌లో విద్యార్థినులపై జరిగిన సంఘటనను ప్రజావారధి వెలుగులోకి తెచ్చిన విషయం పాఠకులకు విదితమే. ఘటనపై స్పందించిన అధికారులు, పోలీసులు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం పట్ల తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.